కెరటం న్యూస్
(సామాన్యుడి ఆయుధం)
బుధవారం 24, జూలై 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్



- రాష్ట్ర విభజన హామీల ఊసేలేదు
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని, ఈ బడ్జెట్ వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు వ్యతిరేకమైన బడ్జెట్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బడ్జెట్‌లో కార్పొరేట్ శక్తులను, విదేశీ పెట్టుబడిదారులను సంతృప్తిపరృడం తప్ప దేశంలో వున్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదని అన్నారు. మొత్తం మీద ఈ బడ్జెట్ సంపన్నులను మరింత సంపన్నులను చేయడం, పేదలను పేదరికం మిగతా 2లో..

# కిసాన్ మోర్చా జాతీయ నాయకుల ప్రత్యేక సమావేశం



**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్ :** సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకుల సమావేశం న్యూ ఢిల్లీ లోని రకాబ్ గురుద్వార్‌లో జరిగింది. మంగళవారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబడిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి మిగతా 2లో..

## బోటానికల్ గార్డెన్‌ను సందర్శించిన పోదెం, రాయల



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** హైదరాబాద్ కొత్తగూడ లోని బొటానికల్ గార్డెన్ ను అటవీ అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య గారితో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు గారు సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ఇలాంటి గార్డెన్స్ పెంపకానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు.గార్డెన్స్ ఆరోగ్యానికి,అహ్లాదానికి ఎంతో దోహదం చేస్తాయని వారు అన్నారు.



# గిరిజనులతో కలిసి నాటేసిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, కెరటం న్యూస్ ప్రతినిధి:** గత పది రోజులుగా తీవ్ర వర్షాలతో రైతులు వేసుకున్న పంటలు కొట్టుకుపోయాయని, అధికారులు నష్టాన్ని అంచనా వేసి, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి, రైతాంగాన్ని ఆదుకోవాలని ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ మిగతా 2లో..





## సబ్బండ వర్గాలకు సంక్షేమ బడ్జెట్..

- బీజేపీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు

3

## ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి: ఆర్.రంగారావు

- మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి

5

# కిసాన్ మోర్చా జాతీయ నాయకుల ప్రత్యేక సమావేశం

(మొదటిపేజీ తరువాయి..)

కేటాయింపులపై సమీక్ష జరిపారు. ప్రపంచంలో అత్యధిక వ్యవసాయ సాగు విస్తీర్ణం లో మొదటిది మన దేశం .దేశ స్థూల జాతీయోత్పత్తి లో 15శాతం వ్యవసాయ రంగానిదైన ప్పటికీ ఈ రంగాన్ని కేంద్ర ప్రభుత్వం గతం లో లాగానే పట్టించుకోలేదని 48 లక్షల కోట్ల బడ్జెట్ లో 1.52 కోట్లు కేటాయించి చేతులు దులుపు కుందని రైతు పండించిన పంటలకు మద్దతు ధరల ప్రస్తావన లేదని సమావేశం నిర్ణహించినది. స్వామి నాథన్ సిఫార్సులను అమలు చేస్తూ అన్ని పంటలకు కనీస మద్దతు ధరలను నిర్ణహించి చట్ట భద్రత కల్పించాలనే డిమాండ్ల పై పార్లమెంటు లో ప్రవేటు బిల్లు పెట్టి చర్చించాలని రేపు ప్రతిపక్ష నాయకులను కలిసి కోరాలని సమావేశం నిర్ణహించనైనది. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కో ఆర్డినేటర్ జగ్జిత్ సింగు దళేవాల్ (పంజాబ్),హర్యానా నుండి అభిమన్యు,లక్వీందర్ సింగ్, కర్ణాటక నుండి శాంతకుమార్ ,తెలంగాణ నుండి నల్లమల వెంకటేశ్వరరావు, తమిళ నాడు నుండి పాండ్యన్ ,కేరళ నుండి బిజు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- టి. ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం నగర కేంద్రంలోని సుందరయ్య భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ రేపటి నుంచి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో విద్య రంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని అదేవిధంగా విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని నూతన కొత్త ప్రభుత్వం వచ్చినా పాత బకాయిలను విడుదల చేయడం లేదని రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది వేల కోట్ల పెండింగ్ స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్స్ ఉన్నాయని వాటిని కూడా తక్షణమే విడుదల చేయాలని గత ప్రభుత్వం అనేక గురుకులాలను ఏర్పాటు చేసింది గాని విద్యార్థులకు సరిపోయేటువంటి వసతులను మాత్రం ఏర్పాటు చేయలేదు రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి గురుకులాలలు సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా ఉన్నాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టళ్లకు గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని అదే విధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు కోటా ప్రేమ్ కుమార్ ,రాజు, మనోజ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి..)

చేయడం లక్ష్యంగా ఉందన్నారు. భారతదేశంలోని అత్యంత సంపన్నులపై సంపద లేదా వారసత్వ పన్ను ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకోవడానికి ప్రజలపై పరోక్ష పన్ను భారంపై ఎలాంటి ఉపశమనాన్ని పొందేందుకు నిరాకరించిందన్నారు. ప్రజలు మరియు ఆర్థిక వ్యవస్థ యొక్క ముఖ్యమైన సమస్యలను పరిష్కరించడంలో బడ్జెట్ విఫలమైందని అన్నారు. ఒకవైపున జనాభా పెరుగుతండగా ఆహార ధాన్యాల ఉత్పత్తి పడిపోవడంతో దిగుమతులు పెరుగుతున్నాయన్నారు. అలాగే 20 లక్షల కోట్ల విదేశీమారక ద్రవ్యాన్ని ఏటా కోల్పోతున్నామని, నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. గ్రామీణ ఉపాధిహామీ దెబ్బతింటుందన్నారు. ద్రవ్యోల్బణం పెరిగి నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగాయని దీనిపై ఎటువంటి కార్యాచరణ బడ్జెట్లో లేదని తెలిపారు. బడ్జెట్లో కార్పొరేట్ విధానాలను అమలు చేస్తున్నారని, తెలుగు రాష్ట్రాల విభజన హామీల అమలు జరపడానికి కేంద్ర బడ్జెట్లో ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రానికి హామీ ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ఊసేలేదని అన్నారు. కేటాయింపులు కూడా వీటికి చేయలేదన్నారు. గిరిజన యూనివర్శిటీ ములుగులో ఏర్పాటు చేసినప్పటికీ, అందుకు తగిన నిధులు కేటాయించలేదని తెలిపారు. పాలమూరు ఎత్తిపోతలను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించలేదని, మూసీ ప్రక్షాళన గురించి రాష్ట్ర ప్రభుత్వం మొర పెట్టుకున్నా స్పందించలేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్యాస్ సబ్సిడీ, జల్ జీవన్ మిషన్ క్రింద తెలంగాణకు 16,100 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినప్పటికీ, ఈ బడ్జెట్లో ఎలాంటి కేటాయింపులు లేవని అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేంద్రం మొండిచెయ్యి చూపిందని నున్నా తెలిపారు.

# గిరిజనులతో కలిసి నాటేసిన డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

(మొదటిపేజీ తరువాయి..)

డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని పరివాహక ప్రాంతాలైన రంగాపురం, నాగారం కాలనీల లో రైతులు వేసుకున్న వరి, పత్తి పంటలు కొట్టుకుపోయాయి. ఆ ప్రాంతం రైతులు, ప్రజాప్రతినిధులు కొత్వాల దృష్టికి తీసుకువెళ్ళగా స్పందించిన ఆయన వ్యవసాయ శాఖా అధికారులతో కలిసి పర్యటించారు. కొట్టుకు పోయిన వరి, పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వ్యవసాయ శాఖా, రెవెన్యూ శాఖల అధికారులు మండలంలో పర్యటించి, పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికలు పంపాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్





ప్రభుత్వం రైతాంగం సంక్షేమానికి కట్టుబడి వున్నదని, అధికారులు నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని, నివేదికలు పంపడం లో అలసత్వం లేకుండా, వెంటనే ప్రభుత్వానికి నివేదికలు పంపాలని కొత్వాల కోరారు. ఈ సందర్భంగా నాగారం కాలనీలో వరి నాట్లు వేస్తున్నగిరిజన మహిళలతో కలిసి కొత్వాల వరి నాటు వేశారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ శాఖా అధికారి శంభో శంకర్, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బాదర్ల జోషి, పాబోలు నాగేశ్వరరావు, గండు భరత్, అజ్మీరా రమేష్, భూక్యా ప్రసాద్, శంకర్, బానోత్ వీరన్న, తేజావత్ భద్రు, పెండ్లి రామిరెడ్డి, తేజావత్ సురేష్, బానోత్ మాంచ, బానోత్ బీముడు, జగన్నాధపురం మాజీ ఉప సర్పంచ్ పాటి వీరభద్రం, వీరు, సతీష్, కృష్ణ, ఎల్లయ్య పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ ఆజాద్, బాలగంగాధర్ తిలక్‌లకు నివాళి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** చంద్రశేఖర్ ఆజాద్ బాలగంగాధర్ తిలక్ ల జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వారిద్దరికీ నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ చంద్రశేఖర్ ఆజాద్ ,బాలగంగాధర్ తిలక్ ల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి వీరుల త్యాగం ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని అందులో చంద్రశేఖర్ ఆజాద్ యొక్క పోరాటం




బాలగంగాధర్ తిలక్ సత్యాగ్రహం వీటిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తి గీతలు అవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా శ్రీదేవి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు సంక్షేమ బడ్జెట్..

- **బీజేపీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలమ్మ ప్రవేశ పెట్టిన కేంద్ర బడ్జెట్ సబ్బండ వర్గాలకు సంక్షేమ బడ్జెట్ అని బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రి నిర్మలా సీతారామన్ ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 8 నెలల కాలానికి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టి అందరి మన్ననలూ అందుకుంటున్నారని వినోద్‌రావు అన్నారు. ఈ బడ్జెట్ లో కీలక రంగాలన్నిటికీ పెద్దపీట వేశారని, ముఖ్యంగా యువత కు స్కిల్ డెవలపెంట్, ఉద్యోగ అవకాశాలు పెంచటం, వ్యవసాయానికి పెద్ద పీట వెయ్యడం, వచ్చే 2 సంవత్సరాలలో కోటి మంది రైతులు సహజ వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయం, 10000 బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్స్ నెలకోల్పోడానికి చర్యలు, టూరిజం, మౌళిక సదుపాయాలు కల్పన, స్థానిక పరిశ్రమలు, తయారీ రంగం అభివృద్ధి కి ఈ బడ్జెట్ ద్వారా చర్యలు తీసుకున్నారని అన్నారు. చిన్న తరహా వ్యాపారానికి రుణ సౌకర్యాలు పెంపు ఇవన్నీ దేశ ప్రజల సమగ్ర అభివృద్ధికి దోహదం చేస్తుందని, వినోద్ రావు



అన్నారు. తాను మెదక్ కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) ఛైర్మన్ గా ఉన్నప్పుడు రైతులకు బయో ఇన్‌పుట్స్ అందజేసిన ఫలితాలను ప్రత్యక్షంగా పరిశీలించి పంచాయతీల వారీగా బయో ఇన్‌పుట్స్ రైతులకు అందజేసే చర్యలను బడ్జెట్ లో తీసుకొన్నందుకు నిర్మల సీతారామన్ కు బీజేపీ నేత తాండ్ర వినోద్ రావు తన కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రధానంగా కేంద్ర బడ్జెట్ ప్రగతిదాయకంగా, దీర్ఘకాలిక దృష్టితో రూపొందిందని ఆయన ప్రశంసించారు. రాబోయే మూడు దశాబ్దాలకు ఈ బడ్జెట్ రోడ్‌మ్యాప్ అందించిందని బీజేపీ నేత తాండ్ర వినోద్‌రావు అన్నారు. కీలకమైన ఉపాధి కల్పనపై బడ్జెట్ ప్రత్యేకంగా దృష్టిసారించడం అభినందనీయమని తాండ్ర వ్యాఖ్యానించారు. భారతదేశంలోని సహజ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేశారని కీర్తించారు. టూరిజం, ఎంఎస్ఎంఈ, స్టార్టప్‌లు, స్పేస్ వంటి భిన్న రంగాల ద్వారా ఉద్యోగాలను అందుబాటులోకి తీసుకురావడంపై దృష్టి సారించారని ఇది నిజంగా అభినందించ దగిన బడ్జెట్ అని హర్షం వెలిబుచ్చారు. నగరీకరణ, నూతన పారిశ్రామిక కారిడార్‌లు, గ్రోత్ సెంటర్లు వృద్ధికి కీలకంగా మారతాయని తాండ్ర వినోద్‌రావు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతికి రూ. 17,500 వరకూ పన్ను ఆదా అవడం స్వాగతించదగిన పరిణామమని పేర్కొన్నారు. దేశం అన్ని విధాలుగా వృద్ధి చెందితే పేద, మధ్యతరగతి వృద్ధి చెందుతుందని, దేశం ఎదిగితే మధ్యతరగతి కూడా ఎదుగుతుందని తాండ్ర పేర్కొన్నారు. అందుకే ఈ బడ్జెట్ ద్వారా దేశ వృద్ధికి ఊతమిస్తూ మధ్యతరగతికి ప్రయోజనం అందించే ప్రయత్నం జరిగిందని వివరించారు.

# తెలంగాణకు మొండి చెయ్యి చూపించిన కేంద్రం

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మేడిపండు చందంగా,పక్షపాతంతో కూడుకొని ఉన్నదని తెలంగాణకు మొండి చెయ్యి చూపించారని, గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు కర్మాగారం గురించి ఊసేలేని బడ్జెట్ ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రోడ్లు, పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా, హైండ్లూమ్ పార్క్స్, కొత్త రైల్వే ట్రాక్లు ఇతర అంశాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా మొండి చెయ్యి చూపించారని అన్నారు. ఈరోజు కేంద్రం ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఏడవ సారి పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పక్షపాతంతో కూడుకొని ఉన్నది, తమ ప్రభుత్వాన్ని కాపాడుకోవడం కోసం కొన్ని రాష్ట్రాలకే ఎక్కువ నిధులు కేటాయించి స్వామి భక్తిని ప్రదర్శించింది 1.48 కోట్లు విద్య నైపుణ్య



అభివృద్ధికి ఏ మూలకు సరిపోవని గ్రామీణ అభివృద్ధికి కేటాయించిన నిధులు చూస్తే,2.66 లక్షల కోట్లు దేశవ్యాప్తంగా చూసినప్పుడు కేటాయింపులుతక్కువగా ఉన్నాయి గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు మరలా గ్రామీణ ప్రాంత పేదలకు మూడు కోట్ల ఇల్లు కట్టిస్తామని చెప్పడం మోసపూరితమైనది వచ్చే సంవత్సరంలో ప్రకృతి వ్యవసాయం కోటి మందితో చేపడతామని చెప్పడం వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు చూస్తే1.52 లక్షల కోట్ల మాత్రమే ఇది రైతాంగాన్ని మభ్యపెట్టే కార్యక్రమం, కోట్ల మంది విద్యార్థులు చదువుకుంటుంటే సంవత్సరానికి ఒక్క లక్ష మందికి విద్యా రుణం ఇస్తామని చెప్పడం విద్యార్థులను మోసం చేయడమే విద్యారంగానికి కేటాయించిన నిధులు అరకొర గతంలో ఇస్తామన్నా రెండు కోట్ల ఉద్యోగాలు మాటను,మరిచి కొత్త వాగ్దానాలు చేస్తున్నారు, 500 పెద్ద కంపెనీలు పెట్టి కోటి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పటం పెద్ద అబద్ధం ప్రజా సంక్షేమానికి ఖర్చు పెట్టాల్సినటువంటి నిధులు ప్రజల సామాజిక ఆర్థిక అసమానతలు పోగొట్టడానికి బదులు ఒరిస్సా రాష్ట్రంలో ఉన్న దేవాలయాలన్నీ అభివృద్ధి చేస్తామని చెప్పటం రాజకీయం తప్ప మరొకటి కాదు 8 నెలల కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ కార్పొరేట్ వర్గాలకు మేలు చేసేదిగా ఉంది ఆశ్చర్యకరంగా అప్పులు వసూలు చేయటానికి ఒక ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.

# మధ్యతరగతిని విస్మరించిన బడ్జెట్

- **ఆర్థిక అంతరాలను మరింత పెంచే బడ్జెట్**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మోదీ ఆలోచనలకు అద్దం పట్టేలా ఉంది. తప్ప ప్రజల వైపు నుంచి ఆలోచించి ప్రవేశపెట్టిన బడ్జెట్లో లేదని సిపిఐ జిల్లా సమితి ఆరోపించింది. బడ్జెట్ పై సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎప్పటిలాగానే సంపన్న వర్గాలకు, కార్పొరేట్ శక్తులకు బడ్జెట్ కొమ్ము కాసింది తప్ప పేద, మధ్యతరగతి వర్గాలను పట్టించుకోలేదన్నారు. మధ్య తరగతి ఆశలను ఆడిఆశలు చేసిందని పేదల గురించి ఏ ప్రత్యేక పథకం ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. దేశంలో ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని అందుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కనీస ఆలోచన చేయలేదని సంపన్నులను మరింత సంపన్నులను చేయడానికి ప్రయత్నించారు తప్ప పెరుగుతున్న ఆర్థిక అంతరాలు దేశ భవిష్యత్తు ప్రమాదమన్న విషయాన్ని ఎనిపి విస్మరించిందని ప్రసాద్ తెలిపారు. యువత గురించి ఆలోచించలేదని యేటా రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని 2014లో చెప్పిన మోడీ పదేళ్ల తర్వాత ఇప్పుడు ఉద్యోగ కల్పనకు కృషి చేస్తామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇప్పటికీ నూటికి 68 శాతం మంది ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించడంతో పాటు దేశీయ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టినట్లుగానే వ్యవసాయ రంగంలో కూడా కార్పొరేట్లను ప్రోత్సహించేందుకు నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రయత్నించిందన్నారు. నైపుణ్యాభివృద్ధికి కేటాయించిన సొమ్ము ఏ మూలకు సరిపోదని ఆయన తెలిపారు. ఏ వర్గాన్ని ఈ బడ్జెట్ సంతృప్తి పర్చలేకపోయిందని ప్రసాద్ తెలిపారు. సంపన్నులు కొనుగోలు చేసే వస్తువులకు జిఎస్టి రాయితీలు, ధరల తగ్గింపుకు అవకాశం కల్పించారని పేద, మధ్యతరగతి ప్రజలు వినియోగించే ఏ వస్తువు ధర తగ్గింపుకు ఈ బడ్జెట్ ప్రయత్నించలేదని ప్రసాద్ తెలిపారు. బడ్జెట్ మొత్తాన్ని ఆదాయపన్ను చెల్లించే వారు సంపన్న వర్గాల చుట్టూనే తిప్పారని అన్నింటికి మించి తెలంగాణ రాష్ట్రం పట్ల అత్యంత వివక్ష ప్రదర్శించారని ఒక మాటలో చెప్పాలంటే తెలంగాణ పట్ల కక్షపూరితంగా వ్యవహరించినట్లుగా ఉందని ఆయన తెలిపారు. పాత అంకెల మార్పే తప్ప బడ్జెట్ లక్ష్యం మాత్రం పాతదేనని ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ప్రసాద్ తెలిపారు.

## మధిర మున్సిపాలిటీ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరం




**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**మధిర మున్సిపాలిటీ సిబ్బందికి వర్షాకాలం దృశ్య సీజన వ్యాధుల బారిన పడకుండా శానిటేష న్ సిబ్బందికి ఉచిత వైద్య శిబిరాన్ని మునిసిపల్ ఛైర్ పర్సన్ మొండితోక లత,మున్సిపల్ కమిషనర్ అహమద్ సఫి ఉల్లా ప్రారంభించారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ మాట్లాడు తూ.. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది అందరూ పాల్గొని వైద్య పరీక్షలు చేపించుకున్నారని, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం డాక్టర్, ఏఎన్ఎం సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో క్యాన్సర్ మందులపై కస్టమ్స్ సుంకం మినహాయింపు

- **ఆరోగ్య సంరక్షణపై నిబద్ధతకు నిదర్శనం**
- **క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కే హరి ప్రసాద్**



**హైదరాబాద్, జూలై 2024:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో క్యాన్సర్ మందులను కస్టమ్స్ సుంకం నుంచి మినహాయించారని క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ చైర్మన్, నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కే హరి ప్రసాద్ తెలిపారు. ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమన్నారు. అరుదైన వ్యాధులకు ఉపయోగించే ఆహారాలు, మందులకు కస్టమ్స్ సుంకం మినహాయింపు రోగులపై ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. ఇతర జీవనశైలి వ్యాధులకు సంబంధించిన మందులు, వైద్య వినియోగ వస్తువులకు మరిన్ని మినహాయింపుల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. ఇది మరింత మందికి ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడానికి సహాయపడుతుందని పేర్కొన్నారు. గత ఏడాదితో పోలిస్తే హెల్త్‌కేర్ బడ్జెట్ కేటాయింపుల్లో పెరుగుదల అంతంత మాత్రమేనన్నారు. అందరికీ నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సాధించడానికి ఉన్న అంతరాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఇంకా ఉందన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశం



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** ఉపాధ్యాయుల సభ్యత నమోదు జనరల్ ఫండ్ నిమిత్తం (2024 –2025) జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మధిరలో క్యాంపియన్ ఉద్దేశించి ప్రసంగిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి నాగూర్ వలి. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా కార్యదర్శి, ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ రావిరాల లక్ష్మణరావు, మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ వినోద రావు, ఈ వీరయ్య మరియు అసోసియేట్ అధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, ట్రెజరర్ బి చెన్నయ్య. ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ మల్ల రాజు ప్రాంతీయ కార్యాలయం ట్రెజరర్ డి బీమ్ శంకర్, మహిళా ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగర సమస్యలు పరిష్కరించాలి

- **యర్రా శ్రీకాంత్ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు..**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** ఖమ్మం నగర ంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని కుక్కలు బెడద విపరీతంగా పెరిగింది రోడ్లపై విపరీతంగా తిరుగుతూ పాదా చారులను. సైకిల్ మోటార్ సైకిల్ పై వెళ్లే వారిని వెంబడించి గాయపరుస్తున్నాయి చిన్నపిల్లలపై స్కూల్ కి వెళ్లే పిల్లలపై దాడి చేసే కరుస్తున్నాయని కుక్కల బెడదను నివారించాలని ఖమ్మం నగరంలో అనేక రోడ్లు దెబ్బతిన్నాయని గుంటలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే వీటి మరమ్మతులు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనుకోలు నీరజ కు విజ్ఞప్తిచేశారు.. ఈరోజు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ కు సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం ఖమ్మం నగర సమస్యలపై మెమోరాండం ఇవ్వటం జరిగింది.. ఖమ్మం నగరంలో అనేక ప్రాంతాలలో రోడ్లన్నీ



గుంటలుగా ఏర్పడ్డాయని వాహనదారులు ప్రమాదాన్ని గురవుతున్నారని వెంటనే మరమ్మతు చేయాలని మరోవైపు కుక్కలు బెడద పందుల బెడద తీవ్రంగా ఉందని కుక్కలు నగరంలోని అన్ని ప్రమాదకరంగా మారాయని పిల్లలు ప్రజలపై దాడి చేస్తున్నాయని దీని కారణంగా అనారోగ్యానికి ప్రజలు గురవుతున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని కుక్కలను పట్టుకొని దట్టమైన అడవి ప్రాంతంలో వదిలి పెట్టాలని యుద్ధ ప్రాతిపదికపై ఈ చర్యలు చేపట్టాలని కుక్కలు పట్టే వారిని గెలిపించాలని కోరారు ఖమ్మం నగర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించి సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని పారిశుధ్యాన్ని పరిరక్షించాలని వర్షాకాలం కారణంగా దోమ కాటుతో విష జ్వరాలు డెంగు మలేరియా వచ్చే ప్రమాదం ప్రమోదం ఉన్నదని దోమల నిర్వహణకు చేతులు చేపట్టాలని డ్రైన్లు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు మేమోరాండంఇచ్చిన వారిలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సభ్యులు వై .విక్రం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు. ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల తిరుపతిరావు మండల నాయకులు ఎస్ కే వి ఏ మీరా టూ టౌన్ కార్యదర్శి బోడబట్ల సుదర్శన్ 3 టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## యువత, మహిళలు, రైతులకు పెద్దపీట

- **ఈ బడ్జెట్ స్థిరమైన వృద్ధికి సూచిక**
- **పెగా సిస్టమ్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ప్లాట్‌ఫారమ్ ఇంజనీరింగ్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య**



**హైదరాబాద్, కెరటం న్యూస్ జూలై 2024:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో యువత, మహిళలు, రైతులకు పెద్దపీట వేశారని పెగా సిస్టమ్స్ ఇండియా వైస్ ప్రెసిడెంట్, ప్లాట్‌ఫారమ్ ఇంజనీరింగ్, సైట్ మేనేజింగ్ డైరెక్టర్ దీపక్ విశ్వేశ్వరయ్య తెలిపారు. ఈ బడ్జెట్ స్థిరమైన వృద్ధికి సూచిక అన్నారు. సామాజిక పురోగతికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ కేవలం సంఖ్యలకు సంబంధించినది మాత్రమే కాదని, అభివృద్ధికి వేదికను నిర్దేశించే వ్యక్తుల సామర్థ్యాలకు సంబంధించి నదని తెలిపారు. ఉత్పాదకతను పెంచడానికి, మానవ వనరుల అభివృద్ధికి తోడ్పడటానికి రూపొందించబడి ందని వివరించారు. సామాజిక న్యాయం, ఆవిష్కరణలలో పురోగతులు, తదుపరి తరం సంస్కరణలు, ఇతర కీలక ఆర్థిక స్తంభాలలో భారతదేశం స్థిరమైన వృద్ధికి ఈ బడ్జెట్ ఒక బలమైన పునాదిని వేస్తుందన్నారు. పబ్లిక్ డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో భారీ పెట్టుబడులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు ఉజ్వల భవిష్యత్తును అందించడం దీని లక్ష్యమన్నారు. కొత్తగా మూడు లక్షల కోట్ల పథకం ప్రవేశపెట్టారన్నారు. ఉన్నత విద్య కోసం రూ.10 లక్షల రుణాలు ఇవ్వనున్నారని తెలిపారు. 20 లక్షల మంది యువకులకు నైపుణ్యం అభివృద్ధి చేయనున్నారన్నారు. కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్‌లను అందించే ప్రణాళికలు ఉన్నాయన్నారు. విజన్ 2047కి అద్భుతమైన మార్గాన్ని సృష్టించడం ద్వారా యువత నైపుణ్యాభివృద్ధి, శ్రామిక శక్తిలో అగ్రగామిగా భారతదేశాన్ని ప్రపంచ పటంలో ఉంచడానికి ఈ బడ్జెట్‌లో

## ఆరోగ్య సంరక్షణ రంగానికి ప్రాధాన్యత

- **ఆరోగ్యంపై ప్రభుత్వ నిబద్ధతకు ఈ బడ్జెట్ నిదర్శనం**
- **అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి**



**హైదరాబాద్, కెరటం న్యూస్ జూలై 2024:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆరోగ్య సంరక్షణ రంగానికి ప్రాధాన్యత ఇచ్చారని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతా రెడ్డి తెలిపారు. ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను పెంపొందించాలన్న ప్రభుత్వ నిబద్ధతకు ఈ బడ్జెట్ నిదర్శనమన్నారు. దశలవారీ తయారీ కింద ఎక్స్‌-రే ట్యూబ్‌లు, ఫ్లాట్ ప్యానెల్ డిటెక్టర్‌ల కోసం ప్రాథమిక కస్టమ్స్ డ్యూటీ (బీసీడీ)లో మార్పు గొప్ప వ్యూహాత్మక చర్య అన్నారు. ఇది ఖర్చులను తగ్గిస్తుందన్నారు. దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచుతుందన్నారు. క్యాన్సర్ మందులపై కస్టమ్స్ డ్యూటీల మినహాయింపు ఇచ్చారన్నారు. మూడు క్యాన్సర్ మందులపై ఈ మినహాయింపు కలదన్నారు. ఒక ప్రధాన ఆరోగ్య సవాలుకు చికిత్స సౌలభ్యం, స్థోమతను మెరుగుపరచడంలో ఒక ముఖ్యమైన దశ అన్నారు. ఈ చర్య క్యాన్సర్ రోగి ఆర్థిక ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం ఆరోగ్య రంగానికి రూ.90,171 కోట్లు కేటాయించిందని తెలిపారు. భారతదేశంలో ఆరోగ్య సంరక్షణ వ్యూహాలను అభివృద్ధి చేయడానికి ఈ పెట్టుబడి కీలకమన్నారు. బడ్జెట్‌లో ఇప్పటికే 70 ఏళ్లు పైబడిన వ్యక్తులకు రూ. ఐదు లక్షల వరకు ఆరోగ్య కవరేజీని ప్రకటించిందన్నారు. ఆరోగ్య సంరక్షణ కోసం కీలకమైన ఇన్నోవేషన్ ఫండ్‌ను కూడా ప్రకటించిందని తెలిపారు. ఈ చర్యలు మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి: ఆర్.రంగారావు

- **మేనిఫెస్టోలో పేర్కొన్నట్లు సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి**





**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి :** పి ఆర్ టి యు మధిర మండల శాఖ ఆధ్వర్యం లో మంగళవారం మొదటిరోజు రామచంద్రపు రం, రొంపిమల్ల, వంగవీడు, సిరిపురం, మటూరు, మర్లపాడు, నిధనపురం తదితర పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల నుండి పిఆర్టీ యు 2024 సభ్యత్వ నమోదు, జనరల్ ఫండ్ క్యాంపెన్ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టినట్లు మధిర మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రవికుమార్, కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు మాట్లాడుతూ... ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభమైన కొద్ది రోజుల్లోనే ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ ప్రమోషన్స్, బదిలీలు చేపట్టడం హర్షించదగిన పరిణామ మని ఇంకా ప్రభుత్వ పాఠశాలల్లో అనేక సమస్యలు ఉన్నాయని ,ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు అన్నింటిని భర్తీ చేయాలని, అప్పటివ రకు విద్యావలంటీర్లను నియమించాలని, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు ఉపాధ్యాయుల పైన కూడా ఉందని విద్యార్థుల సంఖ్యను పెంపునదించుకునేలా ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. బదిలీ అయిన ఎస్ జి టి ఉపాధ్యాయులను తక్షణం రిలీవ్ చేయాలని,పెండింగ్ డి.ఏ లు 4 ఉండటం శోచనీయం అని పిఆర్సి అమలు కావాల్సి సంవత్సరం దాటిపోయినా ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం బాధాకరమని వెంటనే డి.ఏ లు విడుదల చేసి పిఆర్సిపై దృష్టిపెట్టా లని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, వెంకటేశ్వరరావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము.శ్రీనివాసరావు నాయకులు తూమాటి కృష్ణారెడ్డి, శాంతబాబు, జమీర్,శర్మ ,లక్ష్మి రాజ్యం,గుల్జార్, అరుణశ్రీ,జ్యోతి పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీఐ మధు






**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** లైఫ్ ఆఫ్ గివింగ్ ఫౌండేషన్, రైట్ పాత్ హ్యూమానిటీ టీవీ ట్రస్ట్ చైర్మన్ షేక్ గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీఐ మధు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం పొందే గర్భిణీ స్త్రీలకు, మేజర్ ఆపరేషన్ చేయించుకునే రక్తహీనత కలిగి బాధపడే వారికి రక్తం అందాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకుల్ని అభినందించినారు. ఈ సందర్భంగా మధిర సివిల్ హాస్పిటల్ డాక్టర్ అనిల్ పాల్గొని ప్రతి 90 రోజులకి ఒకసారి ఆరోగ్యవంతులు అందరూ విరివిగా రక్తదానం చేయచ్చని తెలియజేశారు. అనంతరం రక్తదాతలకి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్, పాటిబండ్ల సత్యం బాబు పండ్లు అందజేశారు.ఈ కార్యక్రమానికి ఎహెరా రాజు,కే శ్రీను, కోన నరసింహారావు, ఆర్గనైజింగ్ సభ్యులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, ప్రభుత్వ రక్త నిధి సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది,గోవింద్,సందీప్, హెల్త్ అసిస్టెంట్ శ్రీను, షేక్ మహబూబ్, ఎహెరా చైర్మన్ రాజు, శ్రీధర్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయాలి: సీపీఐ(ఎం)



- **బ్యాంకు అధికారులకు సీపీఐ(ఎం) వినతి**

**కారేపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి:** కాంగ్రెస్ ఎన్నికల మ్యానిపెస్టోలో ప్రకటించినట్లు రైతులందరికి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలనిడిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతులు మంగళవారం బ్యాంకు అధికారులకు వినతిపత్రం అందజేశారు. పట్టాపాస్ బుక్ లేవని, పీఎం కిసాన్ డాటా ఆధారంగా అంటూ రుణమాఫీలో కోతలు పెట్టటాన్ని రైతులు నిరసించారు. రైతుల ఆవేదనను బ్యాంకు ఉన్నతాధికారులతో పాటు ప్రభుత్వ ఉన్నతాధికారులకు నివేధించాలని కోరారు. ఈసంధర్భంగా సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట తప్పి షరతుల పేరుతో లబ్ధిదారుల కోత విధించటం సరికాదన్నారు. మ్యానువల్ పహాణీలపై రుణాలు తీసుకోని వాటిని రెన్యూవల్ చేసుకుంటూ వస్తున్నారని వారికి అన్యాయం చేయటం మంచిదికాదన్నారు. కారేపల్లి సోసైటీలో 961 మంది రైతులు పట్టా పాస్ బుక్ లేకుండా ఉన్నారని వారికి 3.18 లక్షలు మాఫీ కావల్సి ఉందన్నారు. 2011 సంవత్సరం నుండి జూన్ 30 2024 వరకు రైతు రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. భూమి పట్టాతో సంబంధం లేకుండా మాఫీ చేయాలని లేకుండా రైతులను సమీకరించి అందోళన చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాశ్, ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు, రేగళ్ల మంగయ్య, కల్తీ భద్రయ్య, దాసరి మల్లయ్య, కరకపల్లి రాయమల్లు, మాలోత్ బాలు, బి.రాంబాబు, వాంకుడోత్ వీరన్న, సీతారామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందించాలి

- **గిన్నారపు మురళి తారక రామారావు తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు..**



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి :** ప్రజా పాలన సంక్షేమ పథకా లలో విద్యుత్తు, గ్యాస్ రాయితీలకు కు సంబంధించి సాంకేతిక సమస్యలతో లబ్ధిదారులు నష్టపోతున్నారని తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళితారకరామారావు అన్నారు, అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారని ఆయన అన్నారు, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని ఆయన అన్నారు సాంకేతిక సమస్యల పరిష్కారానికి రాష్ట్రస్థాయిలో ఎడిట్ ఆప్షన్ రాలేదంటూ జిల్లా అధికారులు చెబుతున్నారే తప్ప సవరణల విషయమై రాష్ట్రస్థాయికి తీసుకెళ్లడం లేదు. ఎంపీడీవో కార్యాలయాల్లో లబ్ధిదారులకు సంబంధించిన ఆహార భద్రత కార్డు కు గ్యాస్, విద్యుత్తు రాయితీలు కల్పించే విధంగా నేరుగా వారికి పూర్తిస్థాయిలో ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలి. ప్రజాపాలన సంక్షేమ పథకాల దరఖాస్తులను ఆన్లైన్ చేసే క్రమంలో పేర్ల నమోదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కన్స్యూమర్ నెంబర్, సెల్ నెంబర్ నమోదులో జరిగిన తప్పిదాలు లబ్ధిదారులకు ఇబ్బందులుగా మారాయి ఆయన వాపోయారు, ప్రభుత్వం స్పందించి ఎంపీడీవో కార్యాలయాలకు పూర్తిస్థాయిలో ఎడిట్ ఆప్షన్ కల్పించి లబ్ధిదారుల కు లబ్ధి చేకూర్చాలి ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు..

## రహదారుల గుంతలకు మరమ్మతులు చేసిన గార్ల పోలీసులు




**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలలో ప్రజలు మృత్యువాత పడుతున్నారని రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆదేశాల మేరకు గార్ల ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ సిబ్బందితో కలిసి గార్ల మండలంలోని మద్రి గూడెం లో రహదారిలో ఏర్పడిన గుంతలను మరమ్మతులు పూర్తి చేశారు, పోలీసుల తీరును చూసి ప్రజలు ప్రశంసలు కురిపించారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాస్, మంగీలాల్ తదితరులు ఉన్నారు.